# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 122, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -22 - జూలై - 2025


## బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో 19కి పెరిగిన మృతుల సంఖ్య...



కూలిపోయింది చైనా తయారీ విమానం!

బంగ్లాదేశ్ లో కూలిపోయిన యుద్ధ విమానం

16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ మృతి

కొనసాగుతున్న సహాయక చర్యలు



## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్

2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్

2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్

# రేవంత్ రెడ్డి 'పదేళ్ల ముఖ్యమంత్రి' వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి ట్వీట్..

రేవంత్ రెడ్డి 'పదేళ్ల ముఖ్యమంత్రి' వ్యాఖ్యలపై రాజగోపాల్ రెడ్డి ట్వీట్.. స్పందించిన మల్లు రవి

పార్టీ విషయాలు ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని మల్లు రవి హితవు

పదేళ్లు సీఎంగా ఉంటానని ఏ సందర్భంలో అన్నారో రాజగోపాల్ రెడ్డికి తెలియదని వ్యాఖ్య

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆగ్రహం



హైదరాబాద్: పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నేతలు సంయమనం పాటించాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి అన్నారు. ముఖ్యమంత్రిపై పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధిష్ఠానం చూసుకుంటుందని ఆయన తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను బహిరంగంగా ఎవరూ మాట్లాడవద్దని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని ఏ సందర్భంలో అన్నారో రాజగోపాల్ రెడ్డికి తెలియదని ఆయన అన్నారు. అదే సమయంలో కేటీఆర్‌పై మల్లు రవి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాగా, ముఖ్యమంత్రిగా మరో పదేళ్లు తానే ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల ఓ సభలో అన్నారు. ఈ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ విధివిధానాలకు విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై తాజాగా మల్లు రవి ఈ విధంగా స్పందించారు.

## కోనేరు హంపికి ఆల్ ది బెస్ట్ చెప్పిన రేవంత్ రెడ్డి

వరల్డ్ కప్ లో దూసుకుపోతున్న కోనేరు హంపి

సెమీస్ కు చేరిన తొలి భారతీయ మహిళగా రికార్డు



వరల్డ్ కప్ లో హంపి విజయం సాధించాలని ఆకాంక్షించిన రేవంత్ రెడ్డి



## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు రాహుల్ గాంధీ ధ్వజం

ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్

## జీవో 49పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం!



ఆదివాసీలకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం

ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం

మిగతా..2లో



## ఆధారాలు చూపించాం కాబట్టే కోర్ట్ రిమాండ్ కు పంపింది: అనిత

- ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోం మంత్రి వివరణ
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం
- ప్రతీ పోలీస్ స్టేషన్ కు రెండు డ్రోన్లు అందిస్తామని వెల్లడి

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్: సీఎం చంద్రబాబు



## 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష

అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు

## రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి కీలక ప్రకటన!

రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ, ఆందోళన వద్దన్న ముఖ్యమంత్రి

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ

ఇప్పటి వరకు 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీపై కీలక ప్రకటన చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయం వేదికగా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కలెక్టర్లు, అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. మంత్రులు బాధ్యత తీసుకొని స్థానిక ఎమ్మెల్యేలను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని మిగతా..2లో

# ఇది ప్రతీకార చర్య... మిథున్ రెడ్డి అరెస్ట్ పై జగన్ స్పందన

ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్

రాజకీయ కుట్రగా అభివర్ణించిన జగన్

ప్రజలకు అండగా నిలిచేవారిని అణచివేస్తున్నారని ఆగ్రహం



అమరావతి: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టును రాజకీయ కుట్రగా, ప్రజలకు అండగా నిలిచే వారిని అణచివేయడానికి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రతీకార చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ ద్వారా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "మిథున్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం నుండి వరుసగా మూడు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన నాయకుడు. ఆయనను శనివారం రాత్రి విజయవాడలో సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల మద్యం కుంభకోణం ఆరోపణలతో ముడిపడి ఉంది. అయితే, ఈ కేసు పూర్తిగా కల్పితం, బెదిరింపులు, ఒత్తిడి, థర్డ్ డిగ్రీ టార్చర్, లంచాల ద్వారా రాబట్టిన బలవంతపు వాంగ్మూలాలపై ఆధారపడిన కేసు" అని జగన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-2019 మధ్య ఆయన పాలనలో జరిగిన అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్నారని, తన సొంత కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని విమర్శించారు. మిగతా..2లో



## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

- 2030 నాటికి అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్
- రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే డిక్లరేషన్ ఉద్దేశం



## కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల ప్రజలకు ఏపీఎస్డీఎంఏ అలర్ట్

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు

బ్యారేజ్ వద్ద 12 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టం

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

మిగతా..2లో



### తెలంగాణ బీజేపీ చీఫ్

ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు ఎప్పుడు సమయం కోరినా ఇచ్చారన్న ఎన్ రామచందర్ రావు

సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదని నిలదీత

బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్న తెలంగాణ బీజేపీ అధినేత

## అక్రమ వలసదారులను బయటకు ఈడ్చేయాలి.. ట్రంప్ హెచ్చరిక




సీబీపీ అధికారిపై అక్రమ వలసదారుడి కాల్పులు

ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్

జోబైడెన్ పాలనలో దేశాన్ని అక్రమ వలసదారులతో నింపేశారని ఆగ్రహం

వారందరినీ ఇప్పుడు సరిహద్దు బయటకు విసిరేస్తామన్న అధ్యక్షుడు

## బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో
# 19కి పెరిగిన మృతుల సంఖ్య...
### కూలిపోయింది చైనా తయారీ విమానం!

బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్-7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె-7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్-7బీజీఐ విమానం సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి
# అచ్యుతానందన్ కన్నుమూత

కేరళ: కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు. అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు. అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

## సభలో నాకు మాట్లాడేందుకు
## అవకాశం ఇవ్వడం లేదు రాహుల్ గాంధీ ధ్వజం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

## ఆధారాలు చూపించాం
## కాబట్టే కోర్ట్ రిమాండ్ కు పంపింది: అనిత

అమరావతి: మద్యం కుంభకోణం కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆధారాల్లేకుండా పోలీసులు ఎవరినీ అరెస్టు చేయరని, ఆధారాలు ఉంటే ఎవరినీ వదిలిపెట్టరని స్పష్టం చేశారు. న్యాయస్థానానికి తగిన ఆధారాలు చూపించాం కాబట్టే మిథున్ రెడ్డిని కోర్టు రిమాండ్ కు పంపించిందని చెప్పారు. ఈ మేరకు శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత ఈ వ్యాఖ్యలు చేశారు. కోర్టు ఆదేశాలను అందరూ గౌరవించాలని వ్యాఖ్యానించారు. మిథున్ రెడ్డి అరెస్టుపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తోసిపుచ్చారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని సూచించారు. ఈ కేసులో ప్రొసీజర్ మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. కాగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో మూడు సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్లు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు త్వరలో ప్రతీ జిల్లాకు ఓ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని వివరించారు. అదేవిధంగా.. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం, ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతీ పోలీసుస్టేషన్ కు రెండు డ్రోన్లు అందిస్తామని హోంమంత్రి అనిత వివరించారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
## -అమరావతి డిక్లరేషన్‌ను విడుదల చేసిన
## సీఎం చంద్రబాబు

అమరావతి: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్‌ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇక, ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, ఎండీలు, సీఓఓలు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తాజా డిక్లరేషన్‌ను ప్రకటించింది.

## కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల
# ప్రజలకు ఏపీఎస్డీఎంఏ అలర్ట్

కృష్ణానదీ: భారీ వర్షాల కారణంగా విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద నీరు అధికంగా చేరుతోంది. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టంకు చేరడంతో, అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఆధారంగా నీటి విడుదల ఎప్పటికప్పుడు మారుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) తెలిపింది. బ్యారేజీ నుండి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నందున కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. నదిలో ప్రయాణాలు చేయరాదని, వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయకూడదని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

## అక్రమ వలసదారులను బయటకు ఈడ్చేయాలి..
## ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ: యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) అధికారిపై అక్రమ వలసదారుడు కాల్పులు జరిపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. అక్రమ వలసదారులను సరిహద్దు బయటకు విసిరేస్తామని చెప్పారు. దాడిచేసిన వ్యక్తిని 2023 ఏప్రిల్‌లో పట్టుకున్నప్పటికీ బహిష్కరించకుండా విడుదల చేశారని విమర్శించారు. కాల్పుల ఘటనపై ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. "జో బైడెన్ పాలనలో విడుదలైన ఒక అక్రమ వలసదారుడు నిన్న రాత్రి న్యూయార్క్‌లో సీబీపీ అధికారిపై కాల్పులు జరిపాడు. అతడిని 2023 ఏప్రిల్‌లో సరిహద్దు వద్ద పట్టుకున్నారు. కానీ బహిష్కరించకుండా విడుదల చేశారు. కాల్పుల్లో సీబీపీ అధికారి గాయపడినప్పటికీ దాడి చేసిన వ్యక్తితో ధైర్యంగా పోరాడారు. ధైర్యాన్ని ప్రదర్శించాడు. డెమోక్రాట్లు మన దేశాన్ని నేరస్థుల ఆక్రమణలతో నింపారు. ఇప్పుడు వారందరినీ బయటకు విసిరివేయాలి, లేదా కేసులు నమోదు చేయాలి, ఎందుకంటే వారు మళ్లీ తిరిగి వచ్చే అవకాశం ఇవ్వకూడదు. వారు చాలా ప్రమాదకరమైన వారు"అని ట్రంప్ ఆ పోస్టులో పేర్కొన్నారు. న్యూయార్క్ పోలీస్ కమిషనర్ జెస్సికా టిష్ కథనం ప్రకారం.. ఈ ఘటన శనివారం రాత్రి 11:50 గంటల సమయంలో ఫోర్ట్ వాషింగ్టన్ పార్క్‌లో జరిగింది. 42 ఏళ్ల ఫెడరల్ ఏజెంట్ ఒక మహిళతో కలిసి హడ్సన్ నది ఒడ్డున ఒక రాతిపై కూర్చొని ఉండగా ఇద్దరు వ్యక్తులు మోపెడ్‌పై వచ్చారు. ఒక వ్యక్తి దిగి అధికారి వద్దకు వచ్చాడు. అతడు దోపిడీకి గురవుతున్నట్టు గ్రహించి వెంటనే తన సర్వీస్ వెపన్‌ను బయటకు తీశాడు. ఇద్దరూ కాల్పులు జరిపారు. అధికారి ముఖం, ఎడమ చేతికి గాయాలయ్యాయి. దాడిచేసిన వ్యక్తి కూడా గాయపడ్డాడు. తర్వాత నిందితులిద్దరూ పారిపోయారు. పారిపోయిన వారిలో ఒకరిని 21 ఏళ్ల అక్రమ వలసదారుడు మిగ్యూల్ మోరాగా గుర్తించారు. అతడు తొడ, కాలికి గాయాలతో ఆసుపత్రిలో చేరాడు. అక్కడ అతడిని అదుపులోకి తీసుకున్నారు. గృహ హింస కేసులో మోరా న్యూయార్క్‌లో ఇప్పటికే రెండుసార్లు అరెస్ట్ అయ్యాడు. మసాచుసెట్స్‌లో దొంగిలించిన ఆయుధాల కేసులో వాంటెడ్‌గా ఉన్నాడు. అతడితో పాటు వచ్చిన మరో వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.



'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# ఇది ప్రతీకార చర్య... మిథున్ రెడ్డి అరెస్ట్ పై జగన్ స్పందన

వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తున్నారని విమర్శించారు. "చంద్రబాబు రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రభుత్వ ఏజెన్సీలను, పచ్చ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. 2014-19లో ప్రైవేట్ మద్యం సిండికేట్లు వృద్ధి చెందాయి, అవినీతి సంస్థాగతీకరించారు. ఇప్పుడు తనపై ఉన్న కేసులను రద్దు చేసుకోవడానికి, 2024-29 కాలానికి తన మద్యం విధానాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ విధానంలో తప్పులు వెతుకుతున్నారు" అని ఆయన ఆరోపించారు. "టీడీపీ అసలు అజెండా ఇప్పుడు స్పష్టంగా ఉంది. వారు సిట్ ను ఉపయోగించి వైసీపీ నాయకులను విచారణ పేరుతో అరెస్టు చేసి, వారిని నిరవధికంగా జైలులో ఉంచడానికి న్యాయ ప్రక్రియను సాగదీయాలని కోరుకుంటున్నారు. వైసీపీని అణచివేయడానికి



ఇటువంటి కుట్రలు జరిగిన ప్రతిసారీ, మేము ధైర్యంగా పోరాడాం. ప్రజలకు అండగా నిలబడి, వారికి గొంతుక ఇవ్వడం ద్వారానే మేము ఎదిగాం. అన్యాయాన్ని నేరుగా ఎదుర్కోవడం ద్వారానే వైసీపీ తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది. టీడీపీ అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యంపై జరిగిన నేరం తప్ప మరొకటి కాదు. ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, వైసీపీ ప్రజలకు అండగా నిలబడుతుంది, వారి గళం మరియు వారి రక్షణగా ఉంటుంది... ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ..." అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## కోనేరు హంపికి ఆల్ ది బెస్ట్ చెప్పిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్: జార్జియాలో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో తెలుగు తేజం, భారత గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి దూసుకుపోతోంది. వరల్డ్ కప్ సెమీస్ కు ఆమె చేరుకుంది. తద్వారా వరల్డ్ కప్ లో సెమీస్ కు చేరిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్లో కోనేరు హంపి చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్ పై 1.5-0.5 తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఆమెకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కోనేరు హంపికి శుభాకాంక్షలు తెలియజేశారు. వరల్డ్ కప్ సెమీస్ కు చేరిన హంపికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని రేవంత్ అన్నారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళగా హంపి నిలవడం తెలుగు ప్రజలకు గర్వకారణమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. వరల్డ్ కప్ లో ఆమె ఘన విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. కోనేరు హంపికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. మరోవైపు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్ ముఖ్ మధ్య జరిగిన క్వార్టర్స్ టైబ్రేకర్ కు వెళ్లింది. తొలి గేమ్ ను డ్రా చేసుకున్న వీరిద్దరూ... రెండో గేమ్ లోనూ పాయింట్స్ పంచుకున్నారు. ఈ క్రమంలో, వీరి టైబ్రేకర్ నేడు జరగనుంది.

## జీవో 49పై రేవంత్ రెడ్డి
# ప్రభుత్వం కీలక నిర్ణయం!

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!.

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు
## కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్
## దక్కలేదు తెలంగాణ బీజేపీ చీఫ్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ,
# రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి
# రేవంత్ రెడ్డి కీలక ప్రకటన!

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీపై కీలక ప్రకటన చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయం వేదికగా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కలెక్టర్లు, అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. మంత్రులు బాధ్యత తీసుకొని స్థానిక ఎమ్మెల్యేలను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తోందని, దీనితో రేషన్ కార్డులకు కూడా డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 7 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరగాలని అన్నారు. రేషన్ కార్డులతో పాటు వర్షాలు, వానాకాలం, పంటసాగు, సీజనల్ వ్యాధుల అంశాలపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. ఎరువులు దొరకడం లేదని అసత్య ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దుకాణంలో ఎంత స్టాక్ ఉందో బయట నోటీసు బోర్డులో పెట్టాలని సూచించారు. ఎరువుల దుకాణాలపై పోలీసులు, అధికారులు నిఘా పెట్టాలని సూచించారు. ఎరువుల దారి మళ్లింపును అడ్డుకునే బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సరిపడా ఎరువులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఖర్చు చేసేందుకు కలెక్టర్లకు రూ. 1 కోటి చొప్పున కేటాయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్,
# మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది. జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది. నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## మేము జన సమీకరణ చేయలేదు: విడదల రజని

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో మాజీ మంత్రి విడదల రజని ఈరోజు సత్తెనపల్లి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రజని మాట్లాడుతూ... జగన్ పర్యటనకు జన సమీకరణ చేశామని కేసులు పెట్టారని తెలిపారు. తాము జన సమీకరణ చేయలేదని... జగన్ పర్యటకు వస్తున్నారని తెలిసి ప్రజలు వారంతట వారే తరలి వస్తున్నారని చెప్పారు. జనం గుండెల్లో జగన్ ఉన్నారని... ప్రత్యేకంగా జన సేకరణ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్ పర్యటనకు అనేక ఆంక్షలు పెట్టారని రజని అన్నారు. పోలీసుల ద్వారా పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మోసపోయామని జగన్ కు ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఏడాది కాలంగా వైసీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డిపై కూడా తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

## బంగ్లాదేశ్ విమాన ప్రమాదంలో
# 19కి పెరిగిన మృతుల సంఖ్య...
### కూలిపోయింది చైనా తయారీ విమానం!




బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్-7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె-7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్. బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్-7బీజీఐ విమానం సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది. టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే
# లక్ష్యంగా పని చేయాలి: కందగట్ల నరహరి



సంగెం, (శుభోదయం న్యూస్): మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడమైనది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తీగరాజు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి. ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి వారం గ్రామ వార్డు కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వేస్తున్న మన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి కల నెరవేరింది అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ, వరి ధాన్యంపై 500 బోనస్, అందించి పేదవాడి కళ్ళల్లో సంతోషాన్ని నింపింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పేదల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి.ప్రకాష్ రెడ్డి గ్రామలలో ప్రతి ఒక్కరికి తెలియజేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి జెడ్ పి పి లను అధిక మెజార్టీతో కైవసం చేసుకునే దిశలో పార్టీ శ్రేణులు ముందుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్చుకోలేక కొన్ని దుష్టశక్తులు దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాలంటే అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న తీరును ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతుల ఆవిష్కరణ

సాప శివరాములు, నీల నాగరాజు

బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జులై 21 : జిల్లా కేంద్రంలోని ఆర్-బీ అతిథి గృహంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గోడప్రతుల ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం జిల్లా అధ్యక్షులు శివరాములు,నాగరాజు లు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైనా ఓబీసీలకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు స్వర్గీయ మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున ప్రతీ సంవత్సరం దేశంలోని అన్ని బీసీ ఉద్యమ శక్తులను కలుపుకొని జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10వ సారి జరిగే ఈ జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి పది వేల మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని,ఈ సభకు దేశంలోని అఖిల పక్ష రాజకీయ పార్టీల నేతలను,ఓబీసీ జాతీయ నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలిపారు.ఉదయం 10 గంటలకు గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే ఈ మహాసభకు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో జాతీయ స్థాయిలో ఓబీసీలు ఎదుర్కొంటున్న డిమాండ్లపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత,నీల నాగరాజు ముదిరాజ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,మరికంటి భూమన్న జిల్లా గౌరవ అధ్యక్షులు,జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహనా చారి,నాగోజి నారాయణరావు,హాజీ అబ్దుల్ అజీజ్,మడిపెద్ది వెంకటి,కుంభాల లక్ష్మణ్ యాదవ్ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్ దయాకర్ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి,అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జుర్రీ గల నరసయ్య,ఎల్ ప్రవీణ్ తదితర బీసీ కుల బాంధవులు పాల్గొన్నారు.

## బొల్లారం ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారిని
## దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్





తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),జూలై 21: ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని కంటోన్మెంట్ బొల్లారం ముత్యాలమ్మ దేవాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ కుమార్ ఎమ్మెల్యేకు స్వాగతం శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శరత్,యువ నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల సమక్షంలో నూతన
## పోలీస్ స్టేషన్ ఎస్సై బాధ్యతలు చేపట్టిన దివ్య



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): గోరి కొత్తపల్లి మండలం నూతన పోలీస్ స్టేషన్ కు మహిళ ఎస్ఐ దివ్య రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యే సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. నూతన గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ను సోమవారం రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. నూతన పోలీస్ స్టేషన్ కు కొత్తగా నియమించిన ఎస్సై దివ్యను పూజారుల వేద మంత్రాలు మధ్యన పోలీస్ కార్యాలయానికి సాదరంగా తీసుకెళ్లగా వారి సమక్షంలో బాధ్యతలు చేపట్టి వారి దీవెనలు అందుకున్నారు. నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ కరే డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్, తో పాటు పంచాయతీ కార్యదర్శి బాల వేణి రాంబాబు కారోబార్ కట్ల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్ అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఇప్పకాయల నరసయ్య, గూటోజు కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ నడిపల్లి విజన్ రావు, జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ గంగుల రమణారెడ్డి గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్, సూదనబోయిన ఓం ప్రకాష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పుట్ట రవి సహాయ కార్యదర్శి గోపు కుమారస్వామి తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్, బాలయ్య పల్లె మాజీ ఉపసర్పంచ్ తొట్ల రవీందర్, మండల సీనియర్ నాయకులు మటిక సంతోష్, కాసెట్టి రాజయ్య కానుగుల తిరుపతి ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్, సూదేన బోయిన రాజయ్య, సండెల మధుకర్, లింగంపల్లి రామారావు,దుగ్యాల రాజేశ్వరరావు,పాతపెల్లి సంతోష్, జూపాక మొగిలి, బుగులోని వెంకటేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ కరెట్ల పెల్లి రాజేందర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల ప్రభాకర్, బీరన్న గుడి చైర్మన్ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఉడుత రమేష్, యూత్ నాయకులు అచ్చ దేవేందర్, బోయిని తిరుపతి, జూపాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీ లు ధరించి జర్నలిస్టుల నిరసన



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం భూపాలపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో జర్నలిస్టుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేగొండ మండల జర్నలిస్టులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్రెస్ క్లబ్ ఎదుట నినాదాలు చేశారు. గోరి కొత్తపల్లి లో జరిగిన మంత్రుల పర్యటనకు జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. జర్నలిస్టులకు కనీస గౌరవ మర్యాదలు లేకుండా మాట్లాడడం ఎమ్మెల్యే పై మండల జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పట్టెం కోటిలింగం, సామల తిరుపతిరెడ్డి, గాజర్ల తిరుపతి గౌడ్, బండి సోమయ్య గౌడ్, బండి కమలాకర్ గౌడ్, సుంకరి శ్రీధర్ పటేల్, బత్తుల ఆనంద్ నేత, బండి సమ్మయ్య గౌడ్, నామాల రమేష్, రొంటాల శంకర్, మంతెన సురేష్, బండారి రాజు, గూనిగంటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) : మంచిర్యాల పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ నాలుగు రోజుల క్రితం ఆశ్రమ పాఠశాలలో పురుగుల అన్నం తినడంతో అస్వస్థత గురైన 8వ తరగతి చదువుతున్న తరుణి అనే విద్యార్థిని, ఆరో తరగతి చదువుతున్న అలకనంద, రేవతి విద్యార్థినిలు. ముగ్గురి విద్యార్థినిలను మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రికి తరలింపు, ఒక విద్యార్థిని పరిస్థితి విషమం.నాలుగు రోజులుగా విద్యార్థినీలు అవస్థకు గురైన కూడా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకపోవడంతో పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు.

## వనమహొత్సవం స్వచ్ఛదనం పచ్చదనం
## నీల్వాయి గ్రామంలో ఎఫ్ఆర్వో హాఫీజోద్దిన్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహొత్సవం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఎఫ్ఆర్వో హాఫీజోద్దిన్ తో కలిసి మొక్కలు నాటి వాటి యొక్క విశిష్టతను మానవాళి మనుగడకు చెట్లు ఏ విధంగా ఉపయోగపడతాయి వివరించిన వేమనపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఆర్ సంతోష్ కుమార్ ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ,యూత్ కాంగ్రెస్ వేమనపల్లి మండల అధ్యక్షుడు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ లింగ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న ,మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, పూర్ణచందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ గాలి మధు, తోకల రామచందర్, మధుసూదన్, ఆవుల మారి పున్నం, చెన్నూరి పురుషోత్తం, వినోద్ రెడ్డి, జగన్, రాజేష్, తిరుమలేష్, వెంకటేష్ గౌడ్, కుబిడ కిష్టయ్య, తోడే సుధాకర్ రెడ్డి, పెరుగు రామ్ దాస్, చెన్నెల గట్టు, జుమ్మిడే శంకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.నామినేషన్ లో భాగంగా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన్న రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్ణయించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడుగా అప్పాసు రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి, పోతరవేని తిరుపతి జిల్లా కోశాధికారి,ముక్కెర శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా యూనియన్ ఉన్న ఫోటోగ్రాఫర్లందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులారా
## చలో గన్ పార్క్ విజయవంతం చేయాలి




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జూలై 22 న అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల నుండి తొలి దశ మలిదశ ఉద్యమకారులంతా రేపు జరుగు చలో గన్ పార్క్ పిలుపుకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి మధ్యాహ్నం ఒకటి గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి హెల్త్ కార్డులు, బస్సులలో ట్రైన్లో ఉచిత సౌకర్యాన్ని కల్పించి 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఒక పత్రికా ప్రకటనలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలిపారు.

## సర్దన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మెదక్, జూలై 21, (శుభోదయం న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండల సర్దన గ్రామం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ముందుగా సిబ్బంది హాజరు పట్టిక,ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు



అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మెదక్ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచి ప్రజల విశ్వాసాన్ని చూర గొంటున్నారని చెప్పారు.ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యం అందించే విధంగా దృష్టి సారించాలని చెప్పారు. తనిఖీలో ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చేయూత పెన్షన్ దారుల
## సదస్సును విజయవంతం చేయండి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, (శుభోదయం న్యూస్): కాగజ్నగర్ పట్టణ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ జాతీయ నాయకులు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి పెద్దపల్లి సత్యనారాయణ, రేగుంట కేశవరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ గుండా థామస్ మాదిగ పాల్గొని మాట్లాడారు ఈనెల 26వ తారీఖున శనివారం ఉదయం 10 గం:కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్న పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలని ఏదైతే ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుతామని వృద్ధులు వితంతులు ఒంటరి మహిళకు 4000 మరియు వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిన పెంచకపోగా దానిమీద మాట్లాడడం లేదు చేయూత పెన్షన్ దారుల మీద వివక్షత చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠంగా చేయూత పెన్షన్ దారుల సమాజాన్ని ఏకం చేసి చలో హైదరాబాద్ చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 26 తారీకు కొమరం జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుంది ఈ సభను విజయవంతం చేయడంలో భాగంగా నేడు కాగజ్నగర్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జ్ మంత్రి మల్లేష్ మాదిగ,జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, కంబాల రమేష్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బన్న మూర్తి,విచ్ ప్లేస్ సీనియర్ నాయకులు కయుం, తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోలెం వెంకటేష్, మాచర్ల శ్రీనివాస్, సైదల అశోక్ జిల్లా విహెచ్పిఎస్ నాయకులు, రెడ్డి సప్తగిరి, అబ్దుల్ కలాం, బాబు బాయ్, నజీర్ భాను, నిట్టూరి చిన్నయ్య, పెరిక రమేష్ , మాతంగి ఆనంద్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నూతన సీఐకి అభినందనలు
# తెలిపిన కాంగ్రెస్ నాయకులు



వర్గల్, మండల రిపోర్టర్ - విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) జులై 21: గజ్వేల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను జగదేవ్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయల వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే సహించబోనని, చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని మాదకద్రవ్యాలు మరియు సైబర్ నేరాల పట్ల త్వరలోనే సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని తెలిపారు.

## ఘనంగా బీజేపీ నాయకుడి జన్మదిన వేడుకలు



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) : బెల్లంపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి జన్మదినం సందర్భంగా తాండూరు మండలంలోని భక్త మార్కండేయ దేవాలయంలో నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం ఆవరణలో మొక్కలునాటారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆశీర్వాదించాలని తన పుట్టినరోజు సందర్భంగా తిరుపతన్నా తన శ్రేయోభిలాషులు, అభిమానులను, కార్యకర్తలను, ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు, అభిమానులు ఆయనకు బర్త్ డే విశేష్ తెలుపుతూ నిండు నూరేళ్ల ఆయు ఆరోగ్యలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్,గుజ్జేటి శేఖర్,రాజు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ఇంట్లో ఐదు మృతదేహాలు..! ముగ్గురు చిన్నారులు సహా విగత జీవులుగా మారిన దంపతులు



ఓ అద్దె ఇంట్లో ఐదు మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు విషం తాడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ విషాద ఘటన గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని బావ్లా తాలూకాలో చోటు చేసుకుంది. శనివారం (జూలై 19) రాత్రి వీరంత విషయం సేవించి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉదయం ఎవరు బయటికి రాకపోవడం పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు వచ్చే చూసే సరికి ముగ్గురు చిన్నారలతో సహా దంపతులు విగత జీవులుగా పడి ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.మృతులను విపుల్ కాంజీ వాఘేలా (34), అతని భార్య సోనాల్ (26), వారి ముగ్గురు పిల్లలు 11, 5 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు కుమార్తెలు, 8 సంవత్సరాల కుమారుడుగా గుర్తించారు. వీరి స్వస్థలం గుజరాత్‌లోని సమీప పట్టణమైన ధోల్కాగా పోలీసులు గుర్తించారు. విపుల్ కంజీభాయ్ వాఘేలా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోనాల్ విపుల్భాయ్ వాఘేలా గృహిణి. కరీనా అలియాస్ సిమ్రాన్ విపుల్భాయ్ వాఘేలా, మయూర్ విపుల్భాయ్ వాఘేలా, యువరాజు విపుల్‌భాయ్ వాఘేలా చదువుకుంటున్నారు.ఈ కుటుంబం మొదట ధోల్కాలోని బార్కోతలోని దేవిపూజక్ వాస్ ప్రాంతానికి చెందినది , కొంతకాలంగా బాగోద్రలో నివసిస్తున్నారు. విపుల్ వాఘేలా తన కుటుంబాన్ని పోషించడానికి ఆటో రిక్షా నడుపుతూ జీవనోపాధి పొందేవాడు. విషం తాగి కుటుంబ సభ్యులు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే, సామూహిక ఆత్మహత్య వెనుక గల కారణం ఇంకా తెలియరాలేదు. ఇప్పటివరకు ఎటువంటి సూసైడ్ నోట్ లభించలేదు. కానీ, ఆర్థిక ఒత్తిడి కారణంగానే కుటుంబ మొత్తం ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. పిల్లలకు విషం ఇచ్చి తర్వాత దంపతులు విషం తాగినట్లు భావిస్తున్నారు.

# డీకేపై సిద్ధరామయ్య సంచలన కామెంట్స్. కర్నాటక రాజకీయాల్లో కొనసాగుతున్న హైడ్రామా





కర్నాటక రాజకీయాలు రసవత్తరంగా మారాయి. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరింది. ఐదేండ్ల వరకు గద్దె దిగేది లేదంటూ సీఎం సిద్ద రామయ్య భీష్మించుకోగా, ఒప్పందం ప్రకారం సీఎం సీటు తనకు అప్పగించాల్సిందేనంటూ డీకే పట్టుపడుతున్నారు.ఈ క్రమంలో కర్ణాటక కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీ ఎమ్మెల్యేలు రెండు వర్గాలుగా చీలిపోయి బహిరంగంగానే విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో హైకమాండ్ సైతం వార్నింగ్ ఇచ్చినా లాభం లేకుండా పోయింది.తాజాగా మైసూరులో జరిగిన ఓ సభలో సిద్ధరామయ్య చేసిన కామెంట్స్ డీకే వర్గంలో మంటలు రాజేసింది. తన ప్రసంగంలో డిప్యూటీ డికె శివకుమార్ పేరును ప్రస్తావించడం పట్ల తన అభ్యంతరాలను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను హైలైట్ చేయడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో, స్వాగత ప్రసంగం సమయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి శివకుమార్ పేరును ప్రస్తావించడాన్ని గుర్తు చేసినందుకు సిద్ధరామయ్య బహిరంగంగా కాంగ్రెస్ నాయకుడిని విమర్శించారు.స్పష్టంగా చిరాకుగా ఉన్న సిద్ధరామయ్య ప్రసంగాన్ని మధ్యలో ఆపి, "డికె శివకుమార్ వేదికపై కాదు, బెంగళూరులో ఉన్నారు. ఇక్కడ ఉన్నవారిని మాత్రమే మేము స్వాగతిస్తాము. ఇంట్లో కూర్చున్న వారికి మేము శుభాకాంక్షలు తెలియజేయలేము" అని అన్నారు. ఈ వ్యాఖ్య కాంగ్రెస్ నాయకులను దిగ్భ్రాంతికి గురిచేసింది.శివకుమార్‌కు దగ్గరగా ఉన్న ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముఖ్యమంత్రి స్వరంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "డికె శివకుమార్ లేకుండా, కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చేది కాదు. ముఖ్యమంత్రి చేయగలిగేది కనీసం ఆయనను గుర్తించడం, ముఖ్యంగా పార్టీ కార్యకర్త వేదికపై ఆయనను గుర్తు చేసినప్పుడు. ఆయన అంత దురుసుగా స్పందించాల్సిన అవసరం లేదు" అని ఆ నాయకుడు తెలిపారు.కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కొంత కాలంగా ఊహాగానాలు చెలరేగుతున్నాయి, సిద్ధరామయ్య మద్దతుదారులు ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు పూర్తి కాలం పనిచేస్తారని చెబుతున్నారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీలోని శివకుమార్ మద్దతుదారులు "సరైన సమయం" వచ్చినప్పుడు ఉప ముఖ్యమంత్రి అత్యున్నత పదవిని చేపడతారని చెబుతున్నారు.

# వరుసగా మూడు రోజుల పాటు పోస్టాఫీసులు బంద్! ఎందుకంటే..?




దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు పోస్టాఫీసులు మూడు రోజులపాటు తాత్కాలికంగా మూతపడనున్నాయి. డిజిటల్ ఎక్సలెన్స్‌లో భాగంగా నెక్స్ట్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తపాలా శాఖ ప్రకటించింది.ఇందులో భాగంగా తిరుపతి డివిజన్ లోని అన్ని పోస్టాఫీసుల్లో ఈ నెల 22న అప్ గ్రేడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్ఫామ్‌కు అవాంతరాలు లేకుండా సురక్షితంగా మారడానికి వీలుగా జూలై 19 నుండి 21 వరకు ప్రణాళికాబద్ధమైన డౌన్‌టైమ్ అమలు చేస్తున్నారు.దీంతో ఆయా రోజుల్లో పోస్టాఫీసులలో ఎటువంటి ప్రజా లావాదేవీలు జరగవని పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సయిదా తన్వీర్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా మైగ్రేషన్, సిస్టమ్ ధృవీకరణలు, కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త సిస్టమ్ సజావుగా, సమర్థవంతంగా లైవ్ లోకి వెళ్లేలా చూసుకోవడానికి సేవల తాత్కాలిక నిలిపివేత అవసరమని వివరించారు.మెరుగైన వినియోగదారు అనుభవం, వేగవంతమైన సర్వీస్ డెలివరీ, మరింత కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్ఫేస్‌ను అందించడానికి ఏపీటీ అప్లికేషన్‌ను రూపొందించారు. నెక్స్ట్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్ అమలులో భాగంగా జూలై 21న తెలంగాణలోని రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలు మినహా అన్ని పోస్టాఫీసుల్లో ఎలాంటి లావాదేవీలు జరగవని అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (టెక్-ఆపరేషన్స్) నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అయ్యో దేవుడా.. తిరుమల క్యూలైన్‌లో ఉండగా గుండెపోటు.. హాస్పిటల్‌కు తరలించగా..



తిరుపతిలో తీవ్ర విషాదం వెలుగు చూసింది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి గుండె పోటుకుగురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భక్తుడు శనివారం ప్రాణాలు కోల్పోయాడు.కర్ణాటక రాష్ట్రం మాలూరుకు చెందిన వేణుగోపాల్(45) అనే భక్తుడు శ్రీవారి దర్శనం కోసం ఈ నెల 17 తిరుపతికి ఒంటరిగా వచ్చాడు. ఇక శ్రీవారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో నిల్చున్నాడు. అతను నారాయణ గార్డెన్స్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించింది భక్తులు టీటీడీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. భక్తుల సమాచారంతో వెంటనే అక్కడికి చేరుకున్న టిటిడి సిబ్బంది.. వెణుగోపాల్‌ను అంబులెన్స్ సహాయంతో వెంటనే స్థానిక అశ్విని హాస్పిట్‌లకు తరలించారు.అక్కడ వేణుగోపాల్‌ను పరీక్షించిన వైద్యులు అతని హార్ట్ స్ట్రోక్ వచ్చినట్టు నిర్ధారించారు. దీంలో అతనికి వెంటనే చికిత్సను అందించారు. అ తర్వాత మెరువైన చికిత్స కోసం అతన్ని స్విమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే గత రెండ్రోజులుగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వేణుగోపాల్ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. దీంతో హాస్పిటల్ సిబ్బంది తిరుపతి టూటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి. మృతుడి వివరాలను తెలుసుకున్నారు. దీంతో కర్ణాటక పోలీసుల సహాయంలో మృతదేహాన్ని వేణుగోపాల్ బంధువులకు అప్పగించే పనిలో ఉన్నారు తిరుపతి టూటౌన్ పోలీసులు.

# కొత్తగా చేరే పార్టీ, గోషామహల్ బై పోల్ పై తేల్చేసిన రాజాసింగ్..!!



బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్ అడుగులు ఎటు. రాజాసింగ్ రాజీనామాను బీజేపీ ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో, బీజేపీ సింబల్ పైన ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ పై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్ కు లేఖ రాసేందుకు పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.కాగా, ఇదే సమయంలో రాజాసింగ్ శివసేనలో చేరుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వీటి పైన రాజాసింగ్ స్పష్టత ఇచ్చారు. కొత్తగా చేరే పార్టీతో పాటుగా గోషామహల్ కు ఉప ఎన్నిక అంశం పైన రాజాసింగ్ తేల్చి చెప్పారు.బీజేపీ నుంచి బయటకు వచ్చిన రాజాసింగ్ రాజకీయ భవిష్యత్ ఏంటి. గోషామహల్ బాధ్యతలను రాజాసింగ్ స్థానంలో మాధవీలత కు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. ఈ సమయంలో రాజాసింగ్ స్పష్టత ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరే అంశం పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తన ఎమ్మెల్యే పదవి పైన బీజేపీ నాయకత్వానిదే తుది నిర్ణయమని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని బీజేపీ సూచిస్తే.. తాను సిద్దంగా ఉన్నానని స్పష్టం చేసారు. తాను చివరి శ్వాస వరకు హిందూత్వం కోసం పోరాటం చేస్తానని తేల్చి చెప్పారు. బీజేపీ అధినాయకత్వం పైన తనకు ఎలాంటి వ్యతిరేక భావం లేదని చెప్పుకొచ్చారు.

## నేడు సెలవు పై ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

ఇక, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో రాజాసింగ్ అమ్మవారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ బోనాల శుభాకాంక్ష లు తెలిపారు.వేలాదిమంది సింహవాహిని అమ్మవారి దర్శనం కోసం వస్తున్నారని చెప్పుకొచ్చారు. యావత్ భారతదేశంలో ఉండే హిందువుల అందరిపై సింహవాహిని అమ్మవారి ఆశీస్సులు ఉండా లని కోరుకున్నానని అన్నారు. దర్శనం అనంతరం ఓ మంత్రి తనతో మాట్లాడారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటేనని, మోడల్ గోశాల కట్టడానికి తన సహకారం కావాలని ఆ మంత్రి తనను కోరారని చెప్పుకొచ్చారు. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవం గా కడతామని గత ప్రభుత్వాలు గుడిపై రాజకీయం చేశారని విమర్శించారు ఎమ్మెల్యే రాజాసింగ్.

# వర్షాకాలంలో తినకూడని ఐదు కూరగాయలు ఇవే!



ఆరోగ్యానికి మించిన సంపద లేదంటారు. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కానీ మారుతున్న జీవనశైలి, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది అనేక రోగాల బారిన పడుతున్నారు.ఇక వర్షాకాలం వలస్తే చాలు వ్యాధులు స్వైర విహారం చేస్తుంటాయి. కలుషితమైన నీరు , ఆహారం వలన అనేక రకాల ఇన్ఫెక్షన్స్ వస్తుంటాయి. అందుకే ఈ సీజన్‌లో తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొన్ని రకాల కూరగాయలను అస్సలే వండుకోకూడదంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.ఆకుకూరలు : ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ వర్షాకాలంలో మాత్రం అవి అంత సురక్షితమైనవి కావు అని చెబుతుంటారు. ఎందుకంటే ఇవి భూమికి దగ్గరగా పెరుగుతుంటాయి. అయితే వర్షాల సమయంలో వరదల సమయంలో ఆకుకూరలు నీటిలో మునిగిపోతాయి. దీని వలన బ్యాక్టీరియా, సంతానోత్పత్తికి ఆకుకూరల మొక్కలు నివాసంగా ఏర్పడుతాయి. అందుకే వీటిని తినకూడదని చెబుతుంటారు. ఒక వేళ అలాంటి ఆకు కూరలు తినడం వలన కడుపు ఇన్ఫెక్షన్స్, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు వస్తాయంట.కాలీఫ్లవర్ :కాలీఫ్లవర్ అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. అయితే దీనిని వర్షాకాలంలో అస్సలే తినకూడదంట. ఎందుకంటే? ఈ సీజన్‌లో కీటకాలు, పురుగులకు ఇది ఆవాసంగా ఉంటుందంట. దీనివలన జీర్ణసమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.క్యాబేజీ : క్యాబేజీ కర్రీతో ఏ వంటకం అయినా సులభంగా చేసుకోవచ్చు. అయితే దీనితో పకోడి లేదా సైడ్ డిష్ క్యాబేజీ ఫ్రైస్ చేసుకొని చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ ఇలా అస్సలే తినకూడదంట. ఎందుకంటే క్యాబేజిలో తేమ ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఇది భూమికి దగ్గరగా ఉంటుంది. కాబట్టి వర్షాకాలంలో దీనిని తినడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతాయంట.పుట్టగొడుగులు : అధిక తేమ కలిగిన ఆహారాల్లో పుట్ట గొడుగులు ఒకటి. వీటిలో ఫంగల్ ఇన్ఫెక్షన్స్ అనేది సాధారణం అందువలన వర్షాకాలంలో వీటిని ఎక్కువగా తినకూడదంట. దీని వలన ఫుడ్ పాయిజనింగ్, అలెర్జీ వంటి సమస్యలు వస్తాయంట. ఒక వేళ వండుకుంటే కొనుగోలు చేసిన వెంటనే వాటిని ఉడకబెట్టాలంట. అంతే కాకుండా ఈ సీజన్‌లో క్యాప్సికమ్ కూడా తినడం మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు

# కొండ చిలువ చెట్టు ఎక్కే విధానం ఎప్పుడైనా చూశారా?



ఏదైనా వీడియో ట్రెండింగ్ కావాలంటే అది సోషల్ మీడియానే అని చెప్పక తప్పదు. ప్రతి రోజు ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి.ముఖ్యంగా పాములు, జంతువులు ఎక్కువగా వైరల్ అవుతుంటాయి. టెక్నాలజీ పెరిగిన తర్వాత ప్రపంచం మొత్తం సోషల్ మీడియాలోనే కనిపిస్తుంది. చిన్న విషయాన్ని కూడా సోషల్ మీడియాలో హైలెట్ అవుతున్నాయి. ఇక వైరల్ వీడియోలకు కొదవే లేదు. ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి వింత విచిత్రం కనిపించిన అది సోషల్ మీడియాలో దర్శమిచేస్తుంది. అయితే ఇక్కడ ఓ పాము చెట్టు ఎక్కడం తెగ వైరల్ అవుతోంది.నిత్యం మనం నెట్టింట్లో పాముల వీడియోలు చాలానే చూస్తుంటాం.. రకరకాల పాములు సోషల్ మీడియా ద్వారా చూస్తుంటాం.. అన్నింటికన్నా పెద్దది భయంకరమైనది కొండచిలువే అని అందరికి తెలిసిందే. పెద్ద పెద్ద జంతువులను సైతం సులభంగా తినెయగల సత్తా ఉంటుంది. అయితే కొండచిలువ ఒక జంతువుని గానీ, మనిషిని గానీ తిన్నట్లయితే దాన్ని అరిగించుకునేందుకు చెట్టుకు చుట్టుకుని అరిగించుకుంటుందని చెబుతుంటారు. అయితే ఇక్కడ కొండచిలువ ఎవ్వరిని తినలేదు కానీ చెట్టెక్కుతూ కనిపించింది. ఈ పాము చెట్టును చుట్టుకుంటూ ఎలా ఎక్కుతుందో చూస్తే ఆశ్చర్యపోతారు.ఈ చెట్టు ఎక్కుతున్న పాము వీడియో నెట్టింట హల్ చల్ చేస్తుంది. మాములుగా పాములు ముందుకు సాగుతూ చెట్లను ఎక్కుతాయి. అయితే కొండచిలువ మాత్రం చెట్టును చుట్టుకుంటు ఎక్కుతుంది. ఈ వీడియో చూడటానికి భయమేసినా ఆ పాము చెట్టు ఎక్కినా తీరు నెటిజన్లను ఆకట్టుకుంటుంది.కొండచిలువలు చెట్టు ఎక్కే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి. అవి కండరాల బలం, కన్సర్టినా లాంటి కదలికల కలయికను ఉపయోగించి పైకి ఎగురుతాయి. అవి తమ బలమైన కండరాలు, పొలుసులతో చెట్టును పట్టుకుంటాయి తరువాత పైకి కదలడానికి నెట్టివేస్తాయి. ఎక్కడానికి ఈ ప్రక్రియను పునరావృతం చేస్తాయి. కొండచిలువలు బలమైన కండరాలు, పొలుసులను కలిగి ఉండటం వల్ల నిలువు ఉపరితలాలను ఎక్కడానికి అవసరమైన పట్టు ఉంటుంది.

# : సీఎస్ఐఆర్- యూజీసీ నెట్ పరీక్ష కొత్త తేదీ ఇదే.. వెబ్‌సైట్లో సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు




హైదరాబాద్, జులై 20: సీఎస్ఐఆర్ యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) జూన్ సెషన్ 2025 పరీక్ష సమీపిస్తుంది. ఈ క్రమంలో పరీక్షకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను ఎన్‌టీఏ విడుదల చేసింది.అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి నగరానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. ఇక పరీక్షకు 4 రోజులు ముందుగా అడ్మిట్ కార్డులు విడుదల కానున్నాయి. షెడ్యూల్ ప్రకారం జులై 28న ఒకే రోజుల్లో ఆన్‌లైన్ విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి షిఫ్ట్, సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు రెండో షిఫ్ట్ పరీక్షలు జరగనున్నాయి.నిజానికి గతంలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు జులై 26, 27, 28 తేదీల్లో నిర్వహించాల్సింది ఉంది. అయితే ఇదే తేదీల్లో హరియాణా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉన్నందున మూడు రోజులకు బదులు.. జులై 28వ తేదీన ఒకే రోజులో పరీక్షను నిర్వహించనున్నట్లు ఇటీవల యూజీసీ ప్రకటన వెలువరించిన సంగతి తెలిసిందే. దీంతో జులై 28వ తేదీన ఒకే రోజులో దేశ వ్యాప్తంగా ఈ పరీక్షను నిర్వహించనుంది. అంటే జులై 28వ తేదీన కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎర్త్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్.. అన్ని సబ్జెక్టులకు ఒకే రోజున పరీక్ష జరగనుంది.

## సీఎస్ఐఆర్- యూజీసీ నెట్ 2025 సిటీ ఇంటిమేషన్ స్లిప్పుల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

కాగా సైన్స్ సబ్జెక్టుల్లో పరిశోధనలకు అవకాశం కల్పించేందుకు జేఆర్‌ఎఫ్‌తోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం యేటా రెండు సార్లు సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో వచ్చిన ర్యాంకు ద్వారా జేఆర్‌ఎఫ్ అర్హత పొందితే సీఎస్ఐఆర్ పరిధిలోని రిసెర్చ్ సెంటర్లలో, విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీకి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే జేఆర్‌ఎఫ్ అర్హత సాధించినవారు యూనివర్సిటీలు, డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికకావచ్చు.

# సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు రూ. కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



ఆస్కార్ అవార్డు పొందిన పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్ కు తెలంగాణ ప్రభుత్వం రూ. కోటి నజరానా ప్రకటించింది. సొంత కృషితో ఎదిగిన రాహుల్..తెలంగాణ యువతకు రోల్ మోడల్‌గా నిలిచాడని సీఎం రేవంత్ రెడ్డి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ కలిసి పాడిన "నాటు నాటు" పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలుచుకుంది. మార్చి 2023 లో జరిగిన 95వ అకాడమీ అవార్డుల వేడుకలో వీరు ఈ పాటను ప్రదర్శించారు. ఆ వేడుకలో ఈ పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే.ఇదిలా ఉంటే ఇటీవల తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డ్స్ తెలుగు సినిమాలోని ప్రతిభను, అలాగే భారతీయ సినిమాలో జీవితకాల విజయాలను గుర్తించేందుకు అవార్డులను అందించింది. అయితే ఈ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. రాహుల్ సిప్లిగంజ్ పేరును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆయన గద్దర్ అవార్డుల వేదిక మీదనే.. హైదరాబాద్ లోకల్ కుర్రాడు అయిన రాహుల్ సిప్లిగంజ్ కు ప్రత్యేక అవార్డు ఏదైనా ఉంటే ప్రకటించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా సింగ్ రాహుల్ కు బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

## “త్వరలో అతిపెద్ద తిమింగలం”.. లిక్కర్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు..



**అమరావతి,:** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణంలో త్వరలో అతి పెద్ద తిమింగలం బయటకొస్తుందని వెల్లడించారు. ప్రపంచంలోనే ఇది అతి పెద్ద మద్యం కుంభకోణమన్నారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు చిన్న తిమింగలాలు మాత్రమే బయటికి వచ్చాయి.. అన్ని ఆధారాలతో త్వరలో పెద్ద తిమింగళం బయట పడుతుందన్నారు. గతంలో అడ్డంగా దోచుకుని జేబులు నింపుకొన్నారని ఆరోపించారు. కూటమి వచ్చాక 500 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యానికి కళ్లెం వేశామని తెలిపారు. రాష్ట్రంలో తక్కువ దొరకే నాణ్యమైన మద్యం అందుతుందన్నారు. రాష్ట్రంలో మద్యంతో పాటు ఇంకా అనేక కుంభకోణాలు బయటికి వస్తున్నాయని చెప్పారు. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 8 గంటల వరకూ సుదీర్ఘంగా ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు.. విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించకపోవటంతో నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ మేరకు మిథున్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఈ కేసులో అరెస్టైన తొలి ప్రజాప్రతినిధి మిథున్‌రెడ్డి.

## మిథున్ రెడ్డి అరెస్టుపై స్పందించిన తమ్మినేని సీతారాం..



**అమరావతి,:** ఆమదాలవలస వైసీపీ కార్యాలయంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మీడియా సమావేశం నిర్వహించారు. మిథున్ రెడ్డి అరెస్టుపై ఆయన స్పందించారు. వంశీ, పూసాన కృష్ణమురళి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిథున్ రెడ్డి ఇలా అనేక మంది నాయకులు అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. చంద్రబాబు సిగ్గులేని పాలన చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లూటీలు, హత్యలు పెరుగుతున్నాయని.. ప్రభుత్వం ఉందా అనిపిస్తుందన్నారు. జగన్ రూ.3.30 లక్షలు కోట్లు అప్పు చేస్తే అందులో రూ. 2.50లక్షల కోట్లు ప్రజలకు సంక్షేమం అందించారని స్పష్టం చేశారు. జగన్ అన్ని వర్గాలకు, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ. 1.8 లక్షల కోట్లు అప్పు చేసిందని.. అప్పుచేసిన డబ్బులు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమిలో బాటిల్ పై 30 రూపాయలు వేసుకొని ఓపెన్ బెల్ట్ షాప్ లు నడుస్తున్నాయని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం వెల్లడించారు. ఇది నారా వారి సారా స్రవంతి పథకమని విమర్శించారు. ఇసుక ఏథేచ్ఛగా తవ్వుకుంటూ పోతున్నారని.. అధికారులు చూస్తూ ఊరుకున్నారన్నారు. పరిమితిని మించి ఇసుక తవ్వుతున్నా.. ఇసుక దోపిడీ జరుగున్నా అడిగే లేడన్నారు. రెడ్ బుక్ పాలన ద్వారా రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

## పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామని అనడం అన్యాయం కాదా?



**హైదరాబాద్, :** జైపూర్‌లో జరుగుతున్న టాక్ జర్నలిజం 9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దేశ రాజకీయాలు, నియోజకవర్గ పునర్విభజన, భాషా విధానాలు వంటి పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ఓటర్ల సవరణలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే దక్షిణాదికి జరుగుతున్న అన్యాయం, పార్లమెంటు సీట్ల కేటాయింపులోని అసమానతలపై విస్తృతంగా మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడుతూ, “బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదు. కానీ ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. భారత ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? ఇండియా లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయినా దాని మీద చర్యలు తీసుకోవాలి,” అని అన్నారు. కేరళ లాంటి రాష్ట్రాలు కుటుంబ నియంత్రణలో అద్భుతంగా ముందంజలో ఉన్నా నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు ఇవ్వడం అన్యాయం అని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. “ఉత్తరప్రదేశ్‌లో కుటుంబ నియంత్రణ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంటు సీట్లు పెంచి దక్షిణాదికి తగ్గిస్తామని చెప్పడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదు. ఈ అన్యాయంపై బీఆర్ఎస్, తెలంగాణ కాంగ్రెస్ కూడా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి,” అని చెప్పారు. దేశానికి ఒకే జాతీయ భాష అవసరం లేదని స్పష్టంచేశారు. “మందబలం, అధికారం ఉన్నాయన్న అహంకారంతో బలవంతంగా హిందీని రుద్దుతామంటే ఒప్పుకోలేం. ఇంగ్లీష్ భాష ప్రపంచవ్యాప్తంగా అవకాశాలకు మార్గం చూపుతోంది. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్ళి ఏమి సాధించగలం?” అని ప్రశ్నించారు.

## నాకు పార్టీ కన్నా దేశం ముఖ్యం.. కాంగ్రెస్‌కు థరూర్ షాక్..



**న్యూఢిల్లీ,:** తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ నేత శశిథరూర్ వ్యవహారం ఆ పార్టీలో సంచలనంగా మారుతోంది. క్రమక్రమంగా పార్టీకి థరూర్‌కి మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా, ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చాయి. శనివారం ఆయన మాట్లాడుతూ.. జాతీయ భద్రత దృష్ట్యా రాజకీయ పార్టీలు ఒకదానితో ఒకటి సహకరించుకోవాలని అన్నారు. ‘శాంతి, సామరస్యం, జాతీయ అభివృద్ధి’ అనే అంశంపై కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీల కన్నా దేశం ముఖ్యమని చెప్పారు. ఎవరికైనా దేశం ముందు ఉంటుందని, పార్టీలు కేవలం దేశాన్ని నిర్మించే సాధనాలు మాత్రమే అని చెప్పారు. ”ముందుగా మీ విధేయత ఏమిటి..? నా దృష్టిలో దేశం ముందు వస్తుంది. పార్టీలు దేశాన్ని మెరుగుపరిచే సాధనం. కాబట్టి నా దృష్టిలో ఏ పార్టీకి చెందిన వారైనా దేశానికి మొదటి ప్రాధాన్యత. “ అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ రక్షణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రభుత్వానికి శశిథరూర్ మద్దతు పలకడంపై కాంగ్రెస్ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ విమర్శలను కూడా ఆయన ప్రస్తావించారు. ‘నేను తీసుకున్న వైఖరి మన సాయుధ దళాలు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం. ఇటీవల మన దేశంలో, మన సరిహద్దుల్లో జరిగిన దాని కారణంగా చాలా మంది నన్ను తీవ్రంగా విమర్శించారు. కానీ నేను నా వైఖరిలో నిలబడతాను, ఎందుకంటే ఇది దేశానికి సరైన విషయం అని నేను నమ్ముతున్నాను” అని అన్నారు. జాతీయ భద్రత దృష్ట్యా కొన్నిసార్లు ఇతర పార్టీలకు సహకరించాలి, అయితే కొన్నిసార్లు పార్టీలు దీనిని నమ్మకద్రోహంగా భావిస్తాయని, అది పెద్ద సమస్య అవుతుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో తప్పనిసరిగా పోటీ ఉంటుందని, కానీ క్లిష్ట సమయాల్లో కలిసి పనిచేయడానికి అవి అడ్డురాకూడదని చెప్పారు.

# జిలేబీ, సమోసాలపై హెచ్చరికలా!

ఆరోగ్యకరమైన ఆహారం అలవాట్ల వల్లనే జీవనశైలి చక్కగా సాగుతుంది. తీసుకున్న ఆహారంలో అత్యధిక మోతాదులో నూనెలు, చక్కెర, వినియోగిస్తుండటంతో అనేక రకాల వ్యాధులు దాపురిస్తున్నాయి. ముఖ్యంగా స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాలు సంక్రమించడానికి అతిగా వేపుళ్లు, చక్కెర, నూనెవంటకాలు, ఉప్పు కారంతో నిండిన స్నాక్స్ వంటివి కారణమవుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి ఆహార, పానీయాలు తీసుకోవడం మానకుంటే దేశంలో 44 కోట్ల మంది స్థూలకాయులుగా మారిపోతారని లాన్సెట్ జర్నల్ నివేదిక ఇటీవలనే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని లక్షాలని అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ఇదే లక్షంతో నాగపూర్ ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) క్యాంపస్‌లో ఏయే ఆహార పదార్థాలను తీసుకుంటే ఎలాంటి వ్యాధులు వస్తాయో హెచ్చరిస్తూ భారీ పోస్టర్లు, బోర్డులు ప్రదర్శించడానికి సన్నాహాలు మొదలయ్యాయి. సమోసా, జిలేబీ, వడాపావ్, లడ్డూలు తదితర సంప్రదాయ వంటకాలతోపాటు చిరుతిళ్లవల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి వివిధ మార్గాల ద్వారా హెచ్చరికలు ముమ్మరంగా ప్రచారం చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని ప్రభుత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలిచ్చింది. ఈ శాఖ కార్యదర్శి శ్రీవాత్సవ జూన్ 21న వివిధ శాఖలకు లేఖలు రాశారు. మొదట ప్రయోగాత్మకంగా నాగపూర్ ఎయిమ్స్ నుంచి ఈ కేంపైన్ ప్రారంభమవుతుంది. ఈ విధమైన చొరవ రెండు నెలల క్రితం సిబిఎస్‌ఇ చేపట్టింది. సిబిఎస్‌ఇ తన అనుబంధ స్కూళ్లు అన్నిటికీ చక్కెర తక్కువగా ఉండే ఆహార పదార్థాలు పిల్లలు తీసుకునే విధంగా సూచనలతో సుగర్‌బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించింది. చక్కెర అధిక శాతం వినియోగించడం వల్ల 2005 2021 మధ్యకాలంలో పురుషుల్లో 15% నుంచి 24% అలాగే మహిళల్లో 12% నుంచి 23% ఊబకాయం పెరిగిందని ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ డేటా వెల్లడించింది. దేశంలోని స్నాక్స్‌లో చక్కెర, నూనె ఏమోతాదులో వాడుతుంటారో స్పష్టం కానప్పటికీ, వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో హెచ్చరికల అవసరం ఎంతైనా ఉంది. పొగాకు ఉత్పత్తులపై ఏ విధంగా హెచ్చరికలు ప్రదర్శిస్తున్నారో అదే విధంగా స్నాక్స్‌పై కూడా హెచ్చరికలు అమలు చేయడం తప్పనిసరి. అయితే జిలేబీ, సమోసా తదితర వంటకాల్లో నూనె, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటున్నాయని, సిగరెట్ ప్యాకెట్లపై పెట్టిన హెచ్చరిక బోర్డుల్లాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు



చేయాలని కేంద్రం ఆదేశించినట్టు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టిపారేసింది. సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే జారీచేశామని సంబంధిత వంటకాల పేర్లను ప్రస్తావించలేదని స్పష్టం చేసింది. అయితే ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం జిలేబీ, సమోసా, లడ్డూల్లో అధిక మొత్తంలో నూనె, చక్కెర స్థాయిలు ఉండటం వాస్తవమే. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే అనారోగ్యానికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక గులాబ్ జామ్‌లో దాదాపు నాలుగైదు టీస్పూన్‌ల చక్కెర ఉంటుంది. అదే ఒక సమోసాలో 11 నుంచి 12 గ్రాముల ఆయిల్ ఉంటుందని అంచనా. ఇలాంటి ఆహార పదార్థాలు రోజూ తింటే ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీటిపై నిషేధం విధించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు లేదు. కానీ వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. స్నాక్స్‌పై ఆరోగ్యమంత్రిత్వశాఖ ఇప్పుడు కళ్లుతెరిచి హెచ్చరికలు జారీ చేయడం విస్మయం కలిగిస్తోంది. ఎందుకంటే అనారోగ్యకర ఆహార ప్యాకేజీలపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్న సంగతే గత కొన్నేళ్లుగా పట్టించుకోవడం లేదు. ఈ ప్యాకేజీల మార్కెట్‌ను క్రమబద్ధీకరించడం కానీ, ప్రకటనలను నివారించడం కానీ ఏవీ జరగడం లేదు. కొవ్వు, చక్కెర, ఉప్పు అత్యధిక స్థాయిలో ఉండే ఆహార పదార్థాల ప్యాకేజీలపై విదేశాల్లో అదనపు పన్నులు విధిస్తూ వినియోగాన్ని తగ్గించ గలుగుతున్నారు. డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, రక్తపోటు వంటి కామన్ నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల నివారణకు, నియంత్రణకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసినట్టుగానే ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలు కూడా సవరించవలసి ఉంది. ఈమేరకు ఫుడ్ ప్యాకెట్ల కవర్‌పై లేబుళ్లపై ఆయా పదార్థాల పోషక విలువల శాతం వివరిస్తూ హెచ్చరికలు ముద్రించవలసి ఉంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ (ప్యాకేజింగ్ అండ్ లేబెల్లింగ్) రెగ్యులేషన్ 2020 లో సవరణలు జరిగాయి. సుప్రీం కోర్టు కూడా ఈఫుడ్ ప్యాకెట్లపై లేబిళ్లు ప్రచురించాలని కూడా ఆదేశించింది. హెచ్ఎఫ్ఎస్ఎస్ (హైలెవెల్స్ ఆఫ్ ఫ్యాట్, సుగర్, అండ్ సాల్ట్) ఫుడ్ అండ్ బెవరేజి ఉత్పత్తులపై లేబిళ్లు ముద్రించాలని, అందులో హెచ్చరికలు సూచించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. హెచ్ఎఫ్ఎస్ఎస్ అంటే అత్యధిక స్థాయిల్లో కొవ్వు, చక్కెర, ఉప్పు ఉన్నాయని నిర్వచించాల్సి ఉంది. కానీ ఇంతవరకు ఇది ఖరారు కాలేదు సరికదా ఆమోదం పొందలేదు. ఐసిఎంఆర్ఎన్ఐఎన్ అధ్యయనంలో హెచ్చరికల లేబిళ్లు, న్యూట్రీస్టార్ రేటింగ్స్, ఒక మోస్తరు అనారోగ్యకర ఆహార పదార్థాలనైనా వినియోగించేందుకు నిర్ణయం తీసుకోడానికి తోడ్పడ్డాయని తేలింది. అనారోగ్యకర ఆహార పదార్థాల వినియోగాన్ని చట్టపరంగా నియంత్రించే పాలనాపరమైన విధానాలు అమలు కాకుంటే వాటిపై అవగాహన కల్పించడానికి ఎంతగా హెచ్చరికలు ముద్రించినా అవి గుర్తులు గానే మిగిలిపోతాయి తప్ప ఎలాంటి ప్రయోజనం నెరవేరదు.

# తెలంగాణలో టిడిపి కూటమి?



రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా సాధ్యమేనన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందే. నిన్న, మొన్నటి వరకూ కారాలు, మిరియాలు నూరి పోసుకున్న వారు తెల్లారే సరికి ఒక్కటై ప్రజలకు షాక్ ఇవ్వడం పరిపాటే. శత్రుపక్షాలు మిత్రపక్షాలుగా మారిపోవడం, ఘాటైన పదజాలంతో కత్తులు దూసుకున్న వారు సైతం చట్టాపట్టాలేసుకోవడం చూస్తూనే ఉన్నాం. అయ్యో అని ముక్కు మీద వేలేసుకోవడం ప్రజలవంతైతే రాజకీయాల్లో ఇది సహజమేనని నేతలు తేలిగ్గా చెప్పేస్తారు. కొన్ని పార్టీలైతే కలిసి పోటీ చేయడం, కొన్నాళ్ళకు విడిపోవడం ఎన్నికల సమయంలో మళ్లీ కలిసి పోటీ చేయడం జరుగుతూనే ఉంది. కలిసి పోటీ చేసి పెద్ద తప్పే చేశాం అని పైకి చెప్పిన వారే మళ్లీ ఎన్నికల నాటికి ఒక్కటి కావడం చూస్తూనే ఉన్నాం. అలాంటి కోవకు చెందిన పార్టీలే బిజెపి.. టిడిపి. ఎన్.టి. రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలూ కలవడం, విడిపోవడం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి అధికారంలో ఉన్నాయి. తాజాగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ రెండు కళ్ళ సిద్ధాంతం గురించి మాట్లాడుతున్నారు. తనకు రెండు కళ్ళూ సమానమేనంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణలోనూ కూటమి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయా? అనే సందేహాలూ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కలిసి పోటీ చేసినట్లు తెలంగాణలోనూ కలిసి పోటీ చేసేందుకు ఏ మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్న అంశమూ చర్చనీయాంశమే. ఆంధ్రలో పని చేసిన మూడు పార్టీల యుగళ గీతం తెలంగాణలోనూ పని చేస్తుందా? మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేస్తే అధికార కాంగ్రెస్‌ను, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్‌ను ఢీ కొట్టడం సాధ్యం కాదు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు ఇంకా సుమారు మూడేళ్ళ సమయం ఉంది కాబట్టి ఇప్పటి నుంచే కూటమి కోసం కసరత్తు చేయడం ఎందుకూ? అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తేనే ఎంత బలంగా ఉన్నాం, ఎక్కడ బలహీనంగా ఉన్నాం, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ? అనే అంచనాకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కాగా, కూటమి ఏర్పాటు దిశగా అడుగులు వేసే విషయంలో బిజెపి నేతల్లో భిన్న స్వరాలు లేకపోలేదు.

ఆ ఆలోచన చేయాల్సిన అవసరం లేదని, సొంతంగా పోటీ చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయం పలువురు సీనియర్లలో ఉంది. వారికి ఆ అభిప్రాయం ఉండడానికి కారణం ఉంది. గతంలోనూ అంటే 1999 సంవత్సరం ఎన్నికల్లో బిజెపికి దేశ వ్యాప్తంగా కార్గిల్ యుద్ధంతో ప్రభంజనంలా గాలి వీచినా దానిని బిజెపి వాడుకోలేకపోయింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇదే మంచి సమయమని భావించి బిజెపి ‘ఢిల్లీ పెద్ద’లతో మంతనాలు జరిపి మిత్రపక్షంగా మారి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఆ ఎన్నికల్లో బిజెపికి పొత్తులో భాగంగా 25 సీట్లు ఇస్తే ఆ పార్టీ 12 సీట్లలో అభ్యర్థులను గెలిపించుకున్నది. ఇప్పుడు తెలంగాణలో బలపడుతున్న సమయంలో మళ్లీ పొత్తు అనో, కూటమిగా జత కడితే బలపడకపోగా బలహీనపడతామేమోనన్న భయం ఒకవైపు, దీంతో కాంగ్రెస్ లేదా టిఆర్ఎస్‌కు మేలు జరుగుతుందేమోనన్న అనుమానం మరోవైపు నేతలను కలవరపరుస్తున్నది. ఆ భయానికి, కలవరానికి అర్థం ఉంది. టిడిపితో జత కడితే ఆంధ్ర నాయకత్వం ఉన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడినట్లు అవతలి పార్టీలు , ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలు ‘తెలంగాణపై ఆంధ్ర పెద్దల పెత్తనం’ అంటూ సెంటిమెంట్ లేవదీసే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అన్నది వారి అంతర్మథనం. ఒకవేళ కలిసి పోటీ చేయకుండా విడివిడిగా పోటీ చేస్తే మూడు పార్టీలూ నష్టపోతాయన్నది మరో లెక్క. ఇదంతా చర్చ, తర్జనభర్జన ఎందుకూ? స్థానిక సంస్థల ఎన్నికలనే సెమి ఫైనల్స్‌గా భావించి కూటమిగా ఏర్పడి పోటీ చేస్తే ఫలితాలను బట్టి ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నాటికి ఆలోచన చేయవచ్చన్న భావన ఉంది. కూటమిగా ఏర్పడితే నష్టం అని, ఒంటరిగా పోటీ చేసి ఎనిమిది లోక్‌సభ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్నామన్న ధీమా బిజెపి కొంత మందికి ఉన్నా, అధికారాన్ని కైవసం చేసుకోవడానికి ఈ శక్తి సరిపోదన్న భావన లేకపోలేదు. అసలే బిసిల అంశం ప్రధానంగా ముందున్నది. ఈ సమయంలో బిజెపికి రథసారధిగా బ్రాహ్మణుడైన రామచందర్ రావుకు అప్పగించింది.పొత్తుల విషయంలో బిజెపి జాతీయ నాయకత్వం జోక్యం చేసుకోదని, రాష్ట్రాల్లోని పరిస్థితులకు అనుగుణంగా పొత్తు కుదుర్చుకోవాలన్నది వారి అభిమతం. మహారాష్ట్రలో బిజెపిశివసేన మధ్య పొత్తు ఉన్నా, తెలంగాణలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు లేదు, పైగా శివసేన ఉనికి, ప్రాబల్యం ఏమీ లేదు. ఇక పొత్తుల విషయానికి వస్తే బిజెపి రాష్ట్ర నాయకత్వం చేతుల్లో ఏమీ ఉండదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తలచుకుంటే ఏకంగా బిజెపి అగ్రనాయకత్వంతో చర్చించి ఒప్పించడం పెద్ద విషయమేమీ కాదు. ఒంటరిగా పోటీ చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకత్వం కోరుకున్నా, అధిష్టానం ఆదేశం శిరోధార్యం. చంద్రబాబు నాయుడు-తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిల మధ్య గురుశిష్యుల బంధం కాబట్టి చంద్రబాబు అంత పెద్ద నిర్ణయం తీసుకుంటారా? అనేది వేచి చూద్దాం.

# తెలంగాణ జీవన సంస్కృతికి ప్రతీక బోనం



వరుణుడు కరుణించి ప్రకృతి పులకించి జాతికి మెతుకునిచ్చి బతుకు నిలిపే అమ్మలకు మొక్కులు తీర్చడం.. అనాది విశ్వాసాలకు ఆధునిక శైలులను సొంతం చేసుకుని నేటికి ప్రజల గుండెల్లో శాశ్వతాక్షరాలుగా, అమ్మ దేవతలుగా వెలుగొందుతున్నవి తెలంగాణ బోనాలు ఆషాఢం, శ్రావణమాసంలో నెలరోజులపాటు జరిగే ఈ పండుగ జూన్ 26న గోల్కొండ అమ్మవారికి బోనం సమర్పణతో అంకురార్పణ జరిగింది. బోనాలనేవి తెలంగాణ ప్రాంతానికే ఓ ప్రత్యేకత. ప్రజల జీవన సంస్కృతి అర్థం చేసుకునేందుకు దోహదం చేస్తుంది. అమ్మతల్లికి పెట్టె నైవేద్యాన్నే బోనంగా పిలుస్తారు. పేదలకు నిరంతరం బువ్వ దొరకాలని, పంటలు పండాలని, వానలు కురువాలని కొత్తనీళ్లతో వచ్చే రోగాల నుండి రక్షించాలని మొక్కులు తీర్చుకునే పండుగ. ”కరువొచ్చినా.. కాలమైనా చేనుకొచ్చిన పురుగు శెరిగిపోయంగ, బువ్వలేని తల్లి బోనమండింది. బోనాల పండుగ నా తెలంగాణ..శివసత్తులాట నా తెలంగాణ” అన్న కవి వాక్కు. బోనం కుండంటే భూమి మట్టితత్వం, శ్రమతత్వం ప్రతిజీవి కూడా పంచభూతాల్లోనే కలిసిపోయే ప్రకృతి హెచ్చరిక. శ్రామికజనులైన కుమ్మరోళ్ల ఇంటి నుండి కొత్తకుండ, సున్నం, జాజు, పట్టీలు, పసుపు, కుంకుమ, బెల్లం బువ్వ, పచ్చిపులుసు నైవేద్యాన్ని బహుఇష్టంతో నిష్టగా పూజిస్తారు పేద తల్లులు. కష్టాలు కన్నీళ్లు దరిదాపుల్లోకి రాకుడదని అమాయక అవ్వలు అచరిస్తున్న ఓ తంతు. తల మీదకి బోనం ఎత్తుకున్నామంటే? గుండెల మీదున్న బాధలు బరువును దించుకున్నట్టు. సార సీసాలు, కల్లు కుండలు, బెల్లంసాక, యాపమండలు, గుగ్గిలం పొగలు, ధూప, దీప నైవేద్యాలు, తొట్టెలు ‘గుడి చుట్టూ’ ఎడ్ల బండ్లు, ప్రదక్షిణలు. మొక్కార్తిలో బోనాలంటే? మొగుళ్లంటే సంబరాలు, ఈడొచ్చిన పిల్లలకు జోడు కుదరాలని, పాడిపంటలు కాపాడాలని అమ్మకు ముక్కు పోగులని, ఏడు దొంతుల తొట్టెలని మొక్కుకుంటారు. చెయ్యెత్తు కోడి పుంజులు, కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు, అమ్మకు ముడుపులు, బైండ్లోళ్ల జమిడిక చప్పుళ్లు, డప్పుల మోతలు, పోతరాజులు, శివసత్తులు ఓ పెద్ద కోలాహలం. ఎన్నడు కలవని ఆడబిడ్డలు బోనాలతో కలుస్తారు. ఊరూరా ముచ్చట్లు, ఆత్మీయ ఆలింగనాలు, గుడిగోపురం లేని గావురాల తల్లికి శ్రామికజన పెద్దలైన కుమ్మరోళ్లు ముదురాజు వృత్తిదారులే.ఇక్కడ పూజారులు మద్యం, మాంసమే అమ్మకు ఇష్టంగా ఆరబోస్తారు. మేకను గావు (నోటితో కొరికి) పట్టి అమ్మకు పెట్టిన బువ్వ అందరూ అనందంగా తినటం. ‘బతుకులోని బాధలన్నీ ఇగ అమ్మకు చెప్పుకున్నాం’ అన్న ఒక భరోసా. ఆ రోజు పల్లెంత ప్రశాంతంగా నిద్రపోతుంది. ఆ పల్లె నుంచి పట్నం దాకా అడుగడుగునా అనేక మంది గ్రామదేవతలు దర్శనమిస్తారు. వ్యవసాయ సీజన్‌లో పంటలను రక్షించుకునే తాపత్రయంలో జరుపుకునే పండుగ. బువ్వ లేనోళ్లకు బువ్వ పుట్టాలని బోనమెత్తే ఒక బహుళ సమిష్టి సంస్కృతికి దండిగా టెంకాయలు కొట్టి సాంబ్రాణి పొగలతో మొక్కులు తీర్చుకున్నారంటే ఏరు వాకకు ఎతమేసినట్టుగా అంతా శుభమే జరుగుతుందన్న విశ్వాసం. ఇదంతా ఆదినుంచి వస్తున్న తంతు. అంబరాన్ని తాకే సంబరం. ఊరు ఊరంతా బాగుండాలనే మట్టి మీది ఒట్టేసి పబ్బతికోరే బోనాల పండుగ. జనమంతా ఉత్సాహంగా ఉత్సవంగా.. జరుపుకునే జనజాతర. రుతు కాలగమనాల పరంగా వ్యాధులకు, రోగాలకు అనువైన సమయం. వేసవి ముగిసి తొలకరి వర్షాలు విస్తారంగా పడే ఈ కాలంలో జంతువులు, మనుష్యుల దేహాలు, ఆరోగ్యాలు, అస్తవ్యస్థతకు లోనవుతాయి. భూమి నుండి అనేక క్రిములు, పురుగులు పుట్టుకొస్తాయి. అందుకే దీన్ని ఈగ కాలమంటారు. అమ్మతల్లి , గత్తర (విరోచనాలు), ఆటలమ్మ (షష్టఅషసవఅ జూశీ)వంటివి పట్టి పీడిస్తాయి. వచ్చే రోగాల నుండి నయం కావాలని పసుపు, బెల్లం, నీరు, బియ్యం కలిపిన అన్నం తింటారు. పసుపు యూరిట్ బయోటిక్స్ రోగ కారకాలను నాశనం చేస్తాయి. వేపరెమ్మలు, శరీరాలనిండా పసుపు ఆరోగ్యానికి స్వాంతన చేకూరుస్తుంది. అందుకే ఆ కాలంలో తమ గ్రామం లేదా తెగను సంరక్షించేందుకు తమదైన ప్రత్యేక గ్రామీణ ప్రతీకలతో కూడిన దేవతలను పూజించటం ఆరంభించారు. కాలాలను అధిగమించి తరాలను దాటి ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయి. దీనికి సజీవ తార్కాణమే బోనాలు. పక్కా శూద్రుల పండుగ. పూజారి ఉండడు, వేద మంత్రాలు, శ్లోకాలు కనపడవు. తెల్లబట్టపరిచి పటం వేసి బైండ్లలు జమ్మిడిక వాయిస్తూ కథలు చెప్తారు. స్త్రీలను గౌరవించే సాంప్రదాయం బోనాల్లో, బతుకమ్మ పండుగల్లో ప్రధానంగా పాల్గొనేది మహిళలే. పూజలందుకునేది కూడా స్త్రీ దేవతలే కావడం ఓ విశేషం. శిగాలు, పునకాలు సాధారణంగా ఎవరికి వస్తాయి? అని మనం పరిశీలిస్తే పేదరికంతో, బాధలతో ఇబ్బందులు పడే శూద్ర స్త్రీలు, ప్రధానంగా యాదవ స్త్రీలు, నిరక్షరాస్యులు మాత్రమే శిగాలు ఉగుతారు. అగ్రకులాల స్త్రీలు ఊగినట్లు దాఖలాల్లేవు. నేడు అమ్మతల్లుల పండుగల్లో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. నేడు గుడులన్నీ అగ్రహారాలు ఆక్రమించాయి. బోనం కుండకు బదులు బిందెలు అవి ఇత్తడివి కాకుండా బంగారు పూత పూసిన బోనం ఒక ”స్టేటస్ సింబల్”గా మారింది. రాయివిగ్రహానికి బదులు గుడిగోపురాలు వెలిశాయి. పూజారులు లేని చోట బ్రాహ్మణులు వచ్చారు. ఇప్పుడు మంత్రాలు, శ్లోకాలు, యజ్ఞలు పుట్టాయి. శిష్ట సంప్రదాయం చుట్టుముట్టింది. ప్రతిగుడికి ఒక ఛైర్మన్‌తో కార్యవర్గం ఏర్పడింది. వనరులన్ని ఆధిపత్య వర్గాల చేతుల్లోకి మారాయి. శ్రమ జీవుల పండుగ సైతం మతపరంగా, గుడులన్నీ పెట్టుబడి వ్యాపార కేంద్రాలుగా విస్తరించాయి. మార్పు లేకుండా మానవ సమాజం లేదు. ప్రతి మార్పు ప్రజలకు ఉపయోగపడాలి. బోనాల జాతరలో ఒక శాస్త్రీయతతో పాటు సాంస్కృతికంగా ”భక్తి పూర్వకంగా” ఆరోగ్యపరంగా ఆరాధన క్రతువుల్లో అంతర్గతంగా దాగి ఉన్నది. ఇదంతా లోకకల్యాణం, సకలజన సంక్షేమం, శ్రమైక జీవన సౌందర్యం. వ్యవస్థలో అందరికి అన్నం దొరికితే అమ్మ తల్లుల అవసరం అంతగా పెరిగేది కాదేమో! కొమ్మ చెక్కితే బొమ్మ.. కొలిచి మొక్కితే అమ్మ” కాదంటే ఏదీ లేదు. ఇది ఊరుమ్మడి ఉత్సవం. ఇది ఒక శ్రమ సంస్కృతి. శ్రామికలోకమంతా జరుపుకునే పండుగ. స్త్రీ మూర్తిని గౌరవించేదిగా,స్త్రీని మహిషాసురవర్ధినిగా, మహాశక్తిగా, మహాతల్లిగా పూజించే బోనాల పండుగకు శరణార్థి.

